# స్టేషన్లో తనిఖీ చేపట్టిన జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు







**కనిగిరి : ప్రజలకు చేరువ**

మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన ఆయన, విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు కనిగిరి నియోజకవర్గంలో పోలీస్ స్టేషన్ తో పాటు హనుమంతునిపాడు, వెనిగండ్ల చంద్రశేఖరపురం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశాన్ని ఇచ్చారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.?తదుపరి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే తమ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగించే రౌడీ మూకల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచుతున్నామని హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి సామాన్యులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటున్నామని, కనిగిరి పట్టణ ప్రజల ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు త్వరలోనే ప్రత్యేక సిబ్బందిని కేటాయిస్తామని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# వెలిగండ్ల మరియు చంద్రశేఖర పురం పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ






**- పోలీస్ స్టేషన్ లలోని నిర్వహించే పలు రికార్డులు పరిశీలన**
**- నమోదైన కేసులపై ఆరా**
**- ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి**
**- చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టి నివారించాలి**
**- జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు**

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**

వెలిగండ్ల మరియు చంద్రశేఖరపురం పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు బుధవారం తనిఖీ చేసి, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లలోని పలు రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు స్టేషన్ ల పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది చెడు నడతగలిగిన వారు వున్నారు, స్టేషన్ సిబ్బంది మొదలైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణలో ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచాలని, సమగ్రత పాటించాలని, కేసులు త్వరితగతిన పరిష్కరించడంతో బాధితులకు సత్వర న్యాయం అందించగలమని తెలిపారు. ప్రతి కేసు సమయంలో జాప్యం లేకుండా బాధితులకు సత్వర సహాయం అందించాలన్నారు. సమస్యతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు.మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి రక్షణ కల్పించేందుకు ముమ్మరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మహిళలకు భద్రత పెంపొందించాలన్నారు.విద్యాసంస్థలలో శక్తి టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, ప్రధాన సెంటర్లలో, జన సమూహాల అధికంగా ఉండే ప్రాంతాలలో, వ్యాపార సముదాయాల వద్ద మరియు నిర్మానుష్య ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.పోలీసు స్టేషన్ పరిధిలోని చెడు నడతగలవ్యక్తుల వేలిముద్రలను అప్ డేట్ చేస్తూ, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పాత నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, సైబర్ నేరాలను నియంత్రించుటకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.బహిరంగ మద్యపానం జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి, అక్కడ క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ఆ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా గ్రామ పంచాయతీ మరియు మున్సిపల్ సిబ్బంది సహకారంతో శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.రహదారి ప్రమాదాల నివారణకు విశిష్ట కృషి చేస్తూ, బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, రహదారి భద్రతా ప్రమాణాలు ప్రతి ఒక్కరు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రాత్రిపూట గస్తీని ముమ్మరం చేయాలని, గ్రామస్తులతో మమేకమవుతు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు.స్టేషన్ ఆవరణలో మొక్కల నాటి స్టేషన్ ఆవరణములను పరిశుభ్రం ఉంచుకోవాలని సూచించారు జిల్లా ఎస్పీ గారి వెంట ఎస్ బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, పామూరు సిఐ ఎం.శ్రీనివాసరావు మరియు సిబ్బంది ఉన్నారు.

## హోలీ సంబరాల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన, సిద్ధన రమేష్

**ప్రజలకు చేరువ**



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో చెన్నారావుపేట మండలం నుండి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ప్రభ బండ్ల ట్రాక్టర్ వాహనాలను గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి వారి జాతర సందర్భంగా చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామ యువ సర్పంచ్ మైదం రాకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభు బండిని మండల నాయకులు టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఖాదర్ పేట శివారు గొల్లపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో హోలీ పండుగను పురస్కరించుకొని మనలో ఐక్యత, స్నేహభావం, సహకారం, పెంపొందించే హోలీ పండుగ అని అందరి కుటుంబాల్లో ఇంద్రధనస్సులోని ఏడు రంగుల్లాగా మన జీవితాల్లో శాంతి సమృద్ధి సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో అందరూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,సర్పంచులు మోహన్ నాయక్, మహబ్ సింగ్, ధార రంజిత్, గూగులోత్ నీలా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, ఆవుల రాములు స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల సోషల్ మీడియా కో - ఆర్డినేటర్ మహమ్మద్ ఆసిఫ్,మెండే విజేందర్,వల్లాజి మహేందర్, రాధారాపు కృష్ణ,నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కోనాపురం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రభ బండ్ల ప్రదర్శనలో మాజీ ఎమ్మెల్యే పెద్ది

**- పార్టీ ప్రభ బండ్లను ప్రారంభించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...,**

**ప్రజలకు చేరువ**



చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలో బుధవారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి జాతర సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ, యూత్ కమిటీ ఆధ్వర్యంలో కట్టిన ప్రభ బండిని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ నాయకులు తక్కలపల్లి రవీందర్ రావు, చెన్నారావుపేట మండలం అధ్యక్షులు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ: కోనాపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పార్టీ కుటుంబ సభ్యుల కోరికలన్నీ నెరవేర్చి, ప్రతి ఒక్కరు సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు.యూత్ కమిటీ సభ్యులు కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు శాలువాతో సత్కరించి, పూల బొకేతో స్వాగతం పలికారు.హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ ప్రభ బండ్ల ప్రదర్శనలో గ్రామ మహిళలు కోలాటం ఆడారు.యువకులు హోలీ సంబరాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోనాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ సభ్యులు,యూత్ కమిటీ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు,పార్టీ శ్రేణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మధువర్సు వారి బ్రాహ్మణ అన్నసత్ర ఉభయం.



కళ్యాణోత్సవం రోజు వస్త్రాలు, పూలు, పండ్లు సత్రం తరుపున స్వామి వారికి సమర్పించు కార్యక్రమం

**కొనకన మిట్ల :ప్రజలకు చేరువ**

మండలం వెలుగొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం గురువారం తెల్లవారుజామున నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్కకళ్యాణం లో భాగంగా కీర్తి శేషులు మధువర్సు సత్యనారాయణ సతీమణి కుసుమంబా వారి కుమారుడు మాధవరావు మనవళ్లు చౌడ వెంకట జయంత్ కుమార్ గోపాలకృష్ణ వారలు స్వామి వారికీ నూతన వస్త్రాలు సమర్పించారు. బజాభజన్త్రీలు పూర్ణకుంభం మధ్య మధువర్సు వారి కుటుంబం వారు స్వామి వారి కళ్యాణమును దిగ్విజయం చేయడం జరిగింది. కళ్యానానికి వచ్చిన బ్రాహ్మణ భక్తులకు మధువర్సు మాధవరావు ఉభయం ద్వారా ఫలహారం తో పాటుగా అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చివరి రోజైన రథం పూరేగింపు అయిన తదుపరి అన్నసత్ర కమిటీ నిర్ణయం మేరకు జమా ఖర్చులు తెలియ జేయడంతో పాటుగా నూతన ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలియ జేయుచున్నారు.

## శ్లోక పాఠశాలకు ఉత్తమ రక్తదాన శిబిర మోటివేటర్ పురస్కారం అందజేత్..

- తలసేమియా వ్యాధి చిన్నారుల రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్నందుకు గాను
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

ప్రజలకు చేరువ




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్లోక పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ కు ఉత్తమ రక్తదాన శిబిర మోటివేటర్ పురస్కారం -2026 ను ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, ఐవిఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాలకు శ్లోక పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ జలిగామ శ్రీకాంత్ సహకరించడం జరుగుతుందని,పాఠశాల అంటే కేవలం విద్య మాత్రమే కాదని విద్యతో పాటుగా సామాజిక సేవలో విద్యార్థులను భాగస్వాములుగా చేయడం ఎంతగానో అభినందనీయమని అన్నారు. రక్తదాన శిబిరం నిర్వహించాలంటే చాలామంది సహయ, సహకారాలు అవసరం అవుతాయని, రక్తదాన శిబిరాలకు సహకరిస్తున్న వారందరికీ అవార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు.తల సేమియా బాధిత చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉందని అలాంటి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు.ఈ శిబిరాలను విజయవంతం చేయడానికి సామాజిక సేవకులు,రక్తదాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## అనాధశ్రమ చిన్నారులకు బుక్స్ పండ్లు పంపిణి కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్...

ప్రజలకు చేరువ



కామారెడ్డి మండలంలోని భవానిపేట్ శివారు చిల్డ్రన్ హోమ్ లోని చిన్నారులకు బుక్స్,పెన్స్ డిక్షనరీ లు మరియు పండ్లు పంపిణీ చేసిన చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి శుభాకాంక్షలు చెపుతూ కలవడానికి వచ్చే వాళ్లకి షాలువాలు,పూల బొకేలకి బదులుగా నోట్ బుక్స్,పెన్స్ ఇతర అవసరమైనా వస్తువలని ఇవ్వాలని చెప్పడం జరిగింది. దీనికి సహృదయంతో స్పందించిన వారు నోట్ బుక్స్,డిక్షనరీ లు ఇవ్వడం ఇవ్వడం జరిగింది.వాటిని వెంటనే మనకు దగ్గరలో ఉన్న ఆశ్రమం చిన్నారులకు నోట్ బుక్స్,పెన్స్,డిక్షనరీ మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.
ఎవరైనా దాతలు ఉంటే కూడా సమాజ సేవలో ముందుండాలని, మానవ సేవే మాధవ సేవ అని అన్నారు.ఈ కార్యక్రమంలో చిల్డ్రన్స్ హోమ్ నిర్వాహకులు శోభన్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,బంగారు దేవదాసు,ఇటుకల శ్రీనివాస్, అక్షయ్,ప్రేమ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టు పైనుంచి పడి చెంచు యువకుడు మృతి

- బాధిత కుటుంబానికి న్యాయం జరగాలంటూ కుటుంబ సభ్యుల డిమాండ్

ప్రజలకు చేరువ



నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో పండుగ వేళ విషాద ఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే బుధవారం ఉదయం కొబ్బరి చెట్టు పైనుంచి పడి చెంచు యువకుడు కాళిదాసు (32) మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కొబ్బరికాయల నిమిత్తమై చెట్టుపైకి ఎక్కి కొబ్బరికాయలు కోస్తుండగా కాలుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. చెట్టు పైకి ఎక్కించిన యజమానిపై చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు మరియు చెంచు జాతి యువకులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న అమ్రాబాద్ ఎస్సై హన్మంత్ రెడ్డి సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలించి చుట్టుపక్కల వాళ్ళని విచారించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశామని అన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి చెరుకుపల్లి వెంకటరెడ్డి





- పెద్దగోగులపల్లిలో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించిన టిడిపి నాయకులు



చంద్రశేఖర పురం, ప్రజలకు చేరువ

రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకొని కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) ప్రయోజనం పొందాలని మండల సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పెద్దగోగులపల్లి రైతు భరోసా కేంద్రంలో మార్క్ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ, రైతులు మధ్యవర్తుల ఆశ్రయానికి వెళ్లకుండా ప్రభుత్వ కేంద్రాల్లోనే పంటలను విక్రయిస్తే సరైన తూకం, పారదర్శక చెల్లింపులు మరియు నేరుగా బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉండి, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి పి మధుబాబు మాట్లాడుతూ కందుల కనీస మద్దతు ధర క్వింటాకు రూ.8,000/- లు, అలాగే శనగలు కనీస మద్దతు ధర రూ.5,875/- లుగా ఉందని, రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకొని లబ్ధి పొందాలని రైతులకు శిక్షించారు రైతు సేవ కేంద్రాలలో గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా సి యం యాప్ నందు నమోదు చేసుకోవడం వలన మద్దతు ధరకు పి విక్రయించుకొనే వీలు ఉంటుందని అన్నారు రైతులు ముందుగా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి బయోమెట్రిక్ వేసి నమోదు చేయ పూర్తి చేసిన రైతుల నుండి మాత్రమే కందులు స్వీకరించబడతాయని తెలిపారు రైతులు నుండి కందులు మరియు శనగలు ఉత్పత్తులను కొనుగోలు చేయబడిన వెంటనే రైతు బ్యాంకు ఖాతాలోనే నేరుగా జమ చేయబడతాయని తెలిపారు రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం సొసైటీల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు మార్క్ఫెడ్, నాఫెడ్ సంస్థల ఆధ్వర్యంలో కొనుగోళ్లు పారదర్శకంగా నిర్వహించ బడతాయని, రైతులు అవసరమైన పత్రాలతో కేంద్రానికి వచ్చి సకాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన మార్గదర్శకాలు, సాంకేతిక సహాయం కూడా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స టిడిపి సీనియర్ నాయకులు నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, పునుగుపాటి రవి కుమార్, కోనంగి వెంకటకొండయ్య, సింగిల్ విండో డైరెక్టర్ దేవాండ్ల నాగరాజు,మండల టిడిపి రైతు సంఘం అధ్యక్షులు మల్లికార్జున, సత్యం, బిజెపి నాయకులు ఇండ్ల సత్యం, బిజెపి మండల కన్వీనర్ పాశం రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మాజీ సీఎం వైఎస్ జగన్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కదిరి






చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ



మాజీ ముఖ్యమంత్రి,వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు ,మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.విశాఖపట్నం జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన వైయస్ జగన్ మోహన్ రెడ్డి ని ఎయిర్ పోర్ట్ లో జిల్లా పార్టీ అధ్యక్షుడు కె కె రాజు తో కలిసి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ రాజకీయ పరిస్థితుల పై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గాజువాక మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి ,గాజువాక ఇంచార్జ్ దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లా విజయ ప్రసాద్ ,విశాఖ డిప్యూటీ మేయర్ కే సతీష్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు,యువజన నాయకులు, ఆదిత్య శైలేష్ ,వైసీపి ప్రచార విభాగం నాయకులు నాగేంద్ర,తదితరులు ఉన్నారు .

# మహిళా దినోత్సవం నాటికి స్త్రీనిధి లోన్స్ పంపిణీ చేయాలి

చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ




మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మహిళా దినోత్సవం నాటికి స్త్రీనిధి రుణాల పూర్తి పంపిణీ చేయాలని, జిల్లాకు కేటాయించిన రూ.214 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటికే రూ.173 కోట్ల రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేసినట్లు జిల్లా ఏజీఎం చిన్న బుల్లెయ్య, స్త్రీనిధి మేనేజర్ ధరణి తెలిపారు. మిగిలిన రూ.41 కోట్లను మహిళా దినోత్సవం నాటికి పంపిణీ చేయడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు ఈ సందర్భంగా సీసీలు, విఓఏలతో జరిగిన చర్చల్లో మహిళా సంఘాల సభ్యులు రుణాలను సకాలంలో వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. జిల్లాలో మొత్తం 21,460 మంది మహిళలకు రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 20,445 మందికి రుణాలు అందజేసినట్లు వివరించారు. మిగిలిన అర్హులైన మహిళలకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని సూచించారు అదేవిధంగా రికవరీ అంశంపై కూడా చర్చించారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి మరిన్ని రుణాలు పొందే అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో స్త్రీనిధి రుణాల పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేసి మహిళల ఆర్థిక సాధికారతకు తోడ్పడతామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి లు, విఓఏ లు తదితరులు పాల్గొన్నారు